


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 307 ఆదివారం 3-11-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు.. మా రాష్ట్రంలో వెలుగులు

**11 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు**

**48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం**

**11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు**

**బిఆర్ఎస్ దుషపరిపాలనకు చరమగీతం పాడాం**

**పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం**

**ప్రధాని మోడీ విమర్శలకు ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం**



**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**

కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్దిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జఎ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

# అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

**- తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న తెలంగాణ - ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు**



**తొలి సమయం హైదరాబాద్,**

కేసీఆఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశు సంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో క్లళెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నీ కుర్చీకే దిక్కు లేదు

**- మా గురించి వ్యాఖ్యలా - ఏలేటి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మండిపాటు**

**తొలి సమయం హైదరాబాద్,**

బిజెపి కార్యాలయంలో ఏలేటి మహేశ్వర రెడ్డికే కుర్చీ లేదని, ఆయన ముందు తన కుర్చీ గురించి చూసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్‌లో ఏదో జరిగిపోతుందని అంటూ చేసే వ్యాఖ్యలతో ప్రచారం రాదని గుర్తించాలని అన్నారు. అసలు మహేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మార్చి ఆయన స్థానంలో మరొకరికి సీఎం బాధ్యతలు అప్పగిస్తారంటూ బీజేపీ పక్షనేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డికి కుర్చీనే లేదన్నారు.


బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటెందన్నారు. ప్రస్తుతం సీఎం ఉండగా కొత్త సీఎం అనే ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. ఈ నెల 6 లేదా 7 వ తేదిన కుల గణనపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల హామీలపై మాట్లాడిన విషయాలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దేశంలో ఎవరు ఎంత జనాభా ఉంటే అంతే ఫలాలు అందాలని రాహుల్ గాంధీ భావించారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కుల గణన పై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని తెలిపారు. కుల గణనపై కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావుల తో రాహుల్ గాంధీ సమావేశం అవుతారని తెలిపారు. ఈ నెల 5 వ తేదిన బోయిన్ పల్లి ఐడియాలజీ సెంటర్ లో సాయంత్రం 4 గంటలకు రాహుల్ గాంధీ కుల, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం అవుతారని వెల్లడించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సర్వే లో పాల్గొనాలని టీపీసీసీ చీఫ్ కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్ళీ కొత్త సీఎం ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బీజేపీలో కనీస గౌరవం లేదని, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు సీటు కూడా లేదన్నారు. కేంద్రంలో బీజేపీ ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదన్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఈనెల 6 లేదా 7వ తేదీన అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేసి కుల గణనతో పాటు అనేక అంశాలపై అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుంటామన్నారు.



**25నుంచి పార్లమెంట్**

# సమావేశాలు

**కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం**



**న్యూఢిల్లీ,నవంబర్2:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించు కోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

**కాంగ్రెస్‌తో జతకట్టడం బాలాసాహెబ్**

# ఆశయాలకు వ్యతిరేకం

**అందుకే బిజెపితో కలసి ప్రయాణిస్తున్నాం**

**ఉద్ధవ్ తీరుపై మండిపడ్డ ఏక్‌నాథ్ షిండే**



**ముంబయి,నవంబర్2:** మహారాష్ట్రలో ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈక్రమంలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రేపై తీవ్ర విమర్శలు చేశారు. 'నేను మహావికాస్ అఘాడి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండేవాణ్ణి. ఆ ప్రభుత్వం బాలాసాహెబ్ ఠాక్రే ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తుంది. శివసేన, భాజపాలు సరైన మార్గంలోనే వెళుతున్నాయి. ఉద్ధవ్ ఠాక్రే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. ఇది బాలాసాహెబ్ ఎప్పుడూ కోరుకోలేదు. శివసేన కార్యకర్తలుగా పార్టీ క్రమశిక్షణను అనుసరిస్తూ.. మార్పు అవసరమని గ్రహించాం. అందులోభాగంగానే భాజపాతో పొత్తు పెట్టుకున్నాం. సీఎంగా ప్రజలకు సేవ చేయడం అంటే ఆఫీసులో ఉండి, ఫేస్‌బుక్ లైవ్‌లో ప్రభుత్వాన్ని నడపడం కాదు. ప్రజల మధ్యలో ఉండి పాలన చేయాలని ఉద్ధవ్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఎన్సీపీ నేత బాబా సిద్దిఖీ హత్యకు సంబంధించిన నిందితులను వదిలిపెట్టేది లేదని ఏక్‌నాథ్ శిందే పేర్కొన్నారు. 'శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఈ ఘటన చాలా దురదృష్టకరం. ఈ హత్యకు సంబంధించిన పలువురు నిందితులు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. ఇందులో భాగస్వాములైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది' అని తెలిపారు. ఇక, మొత్తం 288 స్థానాలకు ఈనెల 20న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 23న ఓట్ల లెక్కింపు జరగనుంది.

**జమ్ము కశ్మీర్‌లో కొనసాగుతున్న**

# ఉగ్రవాదుల ఏరివేత

**ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఆర్మీ**



**న్యూఢిల్లీ, నవంబర్ 2:** జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. తాజాగా అనంత్‌నాగ్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో హల్కన్ గలి ప్రాంతంలో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. కాగా, కశ్మీర్ లోయలో శుక్రవారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన చేసిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు కార్మికులు చనిపోగా.. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని శ్రీనగర్‌లోని జేవీసీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# కుల జనగణన చట్టం ముందు నిలబడేదిగా ఉండాలి

**బి.సి లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి**

**బి.సి కమీషన్ కు నివేదించిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**



**తొలి సమావేశం డెస్క్ హైదరాబాద్ నవంబర్ 2 :** స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటి సారి బి.సి సమాజ సమస్యలను గుర్తించి, సమగ్ర కుల జనగణనకు ముందుకు వచ్చి తెలంగాణ ప్రభుత్వం కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసే ప్రయత్నాలకు బి.సి సమాజం పక్షాన ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ ధన్యవాదాలు తెలుపుతూ బి సి కమీషన్ కు తన 35 అంశాల నివేదికను సమర్పించి మాట్లాడారు.

1. సమగ్ర కుల జనగణన జరపాలి
2. చట్టం ముందు నిలబడే విధంగా సమగ్రంగా ఉండాలి.
3. కుల జనగణలో అతి ముఖ్యమైన సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలి. బి.సి ల సామాజిక, ఆర్థిక స్థితిగతులను స్పష్టంగా లెక్క వేయాలి. స్త్రీ, పురుషుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి గురించి లెక్కలు తీయాలి. విద్యార్హతలు, వృత్తి, స్వంత ఇల్లు, ఆస్తులు, మంచినీటి సౌకర్యాలు, వంట గ్యాస్ తదితర సౌకర్యాల అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.
4. సకల సామాజిక రంగాల్లో బి.సి ల జనాభా దామాషా ప్రకారం వాటా కేటాయించి వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి.
5. ఆదిమ కాలం నుండి ఆధునిక కాలం వరకు దేశానికి వెన్నుముకగా ఉన్న బి.సి సమాజం ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, పారిశ్రామికీకరణ తదితర సామాజిక మార్పులు, పాలకుల విధానాల వల్ల కుల వృత్తులు ధ్వంసమై బ్రతుక లేక బలిదానాలు చేసుకుంటున్నారు.
6. ప్రధాన వృత్తులు ధ్వంసమైన నేటి తరుణంలో కుల వృత్తులను ఆధునీకరించి ఆయా కులాల ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పడాలి.
7. బి.సి ల ప్రధాన ఆధారమైన వ్యవసాయం, వారి ఉత్పత్తులు ప్రపంచ పోటీని ఎదుర్కోలేక పోతున్నాయి.
8. వ్యవసాయాధారిత ప్రజలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించి ప్రత్యామ్నాయ వ్యవసాయం వైపు మరల్చి ప్రపంచానికి వ్యవసాయ ఎగుమతులను పెంచాలి.
9. వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వ్యవసాయ కళాశాలలను పెంచి వ్యవసాయ పట్టభద్రులను తయారు చేసి తద్వారా వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలి. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయాన్ని మార్చే ప్రణాళికలు రూపొందించి బి.సి సమాజాన్ని కాపాడాలి
10. వ్యవసాయ ఉత్పత్తులను ఉచితంగా నిలువ చేసుకునే గిడ్డంగులను నిర్మించాలి. ఉత్పత్తులను గిడ్డంగులలో నిలువ ఉన్న సమయంలో రైతులకు వడ్డీ లేని తాత్కాలిక రుణాలు ఇవ్వాలి.
11. ఉత్పత్తి రంగం నుండి సేవా రంగంలోకి మారిన వారికి నిత్యం పని దొరకడం లేదు. చాలీ చాలని వేతనాలు, పెరిగిన జీవన ఖర్చులకు సరిపోయే ఆదాయం లేక అప్పులు, ఆత్మహత్యలు
12. ఉన్నత చదువులు చదివిన వారికి ఉద్యోగాలు, ఉపాధి లేకపోవడంతో ఎలాంటి భద్రత, రేపటికి గ్యారంటీ, కార్మిక హక్కులు లేని రాపిడో, వోలో లాంటి వాహనాలు నడుపుతూ, స్విగ్గీ జోమాటో లాంటి సంస్థలలో మెజార్టీ బి.సి యువత అసంఘటిత రంగంలో సేవ చేస్తుంది.
13. ప్రైవేటు విద్యా, వైద్య ఖర్చులతో నానాటికి పెరుగుతున్న జీవన ఖర్చులను భరించలేక అప్పులు పాలై కుటుంబాలను విడిచి పారిశ్రామిక నగరాలకు, విదేశాలకు వలసలు పోతున్నారు. ఏ దారి లేని వాళు ృ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.
14. ప్రైవేట్ విద్యా, వైద్యాన్ని అదుపు చేసి, ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను మరింత అభివృద్ధి చేయాలి. సమాన విద్యను అమలు చేసి విద్యా అసమానతలను తొలగిస్తే సమాజానికి చాలా మేలు జరుగుతుంది.
15. ప్రైవేటీకరణలో కార్పొరీకరణ వల్ల పెద్ద మాల్స్ రావడం వల్ల చిరు వ్యాపారాలు, మధ్యస్థ వ్యాపారాలు, విద్యా సంస్థలపై ఆధారపడిన బి.సి సమాజం తీవ్రంగా నష్టపోతుంది.
16. నిరుద్యోగ సమస్య బి.సి సమాజంలో ఎక్కువగా ఉంది. పి జి, పి హెచ్ డి లు చదివినా, గోల్డ్ మెడల్ కొట్టినా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగానే వారి జీవితాలను ముగిస్తున్నారు. నిరుద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాది అవకాశాలు పెంచాలి.
17. ఓపెన్ కాస్ట్, రోడ్లు, ప్రాజెక్టులు తదితర అభివృద్ధి పేరుతో విధ్వంసం జరిగి నిరాశ్రయులైన వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలి.
18. గ్రామాల్లో ఉపాధి కరువై పట్టణాలకు వలస వచ్చి అడ్డ మీద కూలీలుగా బతుకుతున్నవారికి, నివాసం లేక, ఫుట్ పాత్ లపై జీవనం గడుపుతున్నారు. అలాంటి వారికి ఆసరాగా నిలవాలి
19. స్వంత భూమి లేక కౌలు రైతులుగా బి.సి సమాజం ఎన్నో నష్టాలకు లోనవుతుంది. భూమి లేని పేద బి.సి లకు 5 ఎకరాల భూమి కేటాయించాలి.
20. పట్టణ, గ్రామం తేడా లేకుండా వారు నివాసం ఉండే దగ్గర కనీసం 100 గజాల ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి సహకారం అందించాలి
21. ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించాలి. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలి
22. సకల సమస్యలతో సతమవుతూ అప్పుల పాలవుతున్న బి.సి సమాజం మద్యానికి బానిసలై 40 ఏండ్లు నిండకముందే మరణిస్తుడడంతో కుటుంబాలు, బావితరం చింద్రం అవుతుంతుంది. విచ్చల విడి మద్యం అమ్మకాలను అరికట్టాలి. క్రమంగా మద్యపానాన్ని నిషేధించాలి.
23. ఏ వర్గాల్లో లేని క్రిమీలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలి
24. జాతీయ న్యాయ కళాశాలల్లో, జుడీషియరీలో బి.సి లకు రిజర్వేషన్లు కల్పించాలి
25. బి.సి సమాజానికి నష్టం చేస్తున్న ఇ డబ్లు ఎస్ రిజర్వేషన్లను ఎత్తివేయాలి
26. చట్టసభల్లో బి.సి లకు జనాభా దామాషా ప్రకారం వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పోరాటం చేయాలి.
27. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ లో చేసిన వాగ్దానం ప్రకారం బి.సి లకు అన్ని స్థాయిల ఎన్నికల్లో సీట్లు అధికంగా కేటాయించాలి.
28. బి.సి లు రాజకీయంగా ఎదగడం కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలి.
29. మంత్రి పదవుల్లో బి.సి లకు 50 శాతం కేటాయించాలి
30. పబ్లిక్ సర్వీస్ కమీషన్ల లాంటి నామినేటెడ్ పదవుల్లో 50 శాతం బి.సి లకు కేటాయించాలి.
31. కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేయకుండా అమలు చేయాలి
32. జాతీయ స్థాయిలో జరిగే జనగణనలో బి.సి జనగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.
33. అత్యంత వెనుకబడిన తరగతుల (ఎం బి సి), సంచార జాతుల స్థితిగతులను సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలి.
34. కుల కార్పొరేషన్లను బలోపేతం చేయాలి
35. ఎం బి సి ల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

# ప్రచారం కోసమే తెలంగాణ సిఎం మార్పు

**- సంక్రాంతి ముందు సర్పంచ్ ఎన్నికల నిర్వహణ**

**- ఇందిరమ్మ ఇళ్ల కోసం అడుగులు వేస్తున్నాం - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ**

**హైదరాబాద్,నవంబర్ 2:** తెలంగాణలో సీఎం మార్పుపై బిజెఎల్‌పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్, ఇటు మంత్రులు భగ్గుమన్నారు. ఈ ప్రచారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా స్పందించారు. శనివారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ... కేవలం ప్రచారం కోసం ఇలాంటి వ్యాఖ్యాలు చేస్తున్నారని కొట్టి పారేశారు.

సంక్రాంతి పండగ ముందు సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి త్వరగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇకపోతే తెలంగాణ సీఎం మార్పు ఉండదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని తెలిపారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏమైనా చిన్న చిన్నవి ఉంటే అవి టీ కప్పులో తుఫాను మాత్రమే అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవల్‌కు లక్ష, లెంటల్ లెవల్‌కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్‌కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు.



## డైట్. కాస్మొటిక్ చార్జీలు పెంచటంపై గురుకుల విద్యార్థుల సంబరాలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మరిపెడ విద్యార్థులు**

**విద్యార్థుల సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్**



**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**
వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు,ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ,విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంపై డోర్నకల్ నియోజకవర్గంలో మరిపెడ సాంఘికసంక్షేమగురుకుల పాఠశాలలో విద్యార్థుల సంబరాలు జరుపుకున్నారు , ఉత్సాహం లో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

**ప్రశ్నిస్తే కేసులు పెటట్ఇ బెదిరిస్తారా**

**శ్రీనివాస్ గౌడ్ తదితరులపై కేసులు దారుణం**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు**

**హైదరాబాద్,నవంబర్2:** ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడించారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

## నిజామాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచు

**పలు జిల్లాల్లోనూ పొగమంచు ఆవరింపు**

**నిజామాబాద్,నవంబర్2:** నిజామాబాద్ జిల్లాలో దట్టమైన పొగమంచు ఆవరించింది. వేకువ జామున భారీగా పొగమంచు కురవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇందూరు పట్టణంలో కనుచూపుమేరలో పొగ మంచు నెలకొంది. ముందు వెళ్తున్న వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు. చలితో ప్రజలు వణికిపోయారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో కూడా పొగమంచు భారీగా గురిసింది. జిల్లాలోని జన్నారం, దండేపల్లి మండలాల్లో పొగమంచు అలముకున్నది. వికారాబాద్ జిల్లాలోనూ పొంగమంచు ఆవరించింది. శనివారం ఉదయం వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి కొండల పరిసరాలను మంచు దుప్పటి కమ్మేసింది.

# పగలు...పంతాలతో సాధించిదేమిటి?

**కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం**

**ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం**

**గత పాలనలో ప్రోటోకాల్ పాటించలే**

**కమీషన్లకు కక్కుర్తి పడి కేంద్ర నిధులను డైవర్ట్ చేశారు**

**మోదీ హయాంలో రాష్ట్రానికి అత్యధిక సీఆర్ఐఎఫ్ నిధులు**

**గడ్కరీకి ప్రత్యేక కృతజ్ఞతలు**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**మల్యాల నుండి కాచారం వరకు రూ.25 కోట్లతో డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంసహా కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల హాజరు**





**తొలి సమయం కరీంనగర్,నవంబర్ 2**
ఎన్నికల వరకే రాజకీయాలు. ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రజాభివృద్ధి కార్యక్రమాల కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించిందని మండిపడ్డారు. నాటి ప్రభుత్వం కమీషన్లు, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పనిచేయలేదని, అధికారులను కూడా పనిచేసుకోనివ్వలేదని అన్నారు. శనివారం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో కలిసి రూ.25 కోట్ల వ్యయంతో మల్యాల చౌరస్తా నుండి కాచారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అందరికీ నమస్కారం.... చాలా రోజుల తరువాత ప్రోటోకాల్ ను పాటించడం కన్పించింది. ఇది మంచి వాతావరణం. అధికారులు కూడా ఆనందంగా ఉన్నారు. గతంలో ఎట్లుందో మీరు చూశారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రోటోకాల్ పాటించలే. నిబంధనలను ఉల్లంఘించు. కమీషన్లకే పరిమితమై పనులు చేయలే. నిబంధనలు పాటించలే. అధికారులను కూడా పని చేయకుండా ఒత్తిడి తెచ్చారు. పేరు ప్రఖ్యాతులకే బీఆర్ఎస్ ప్రాధాన్యతనిచ్చింది. కమీషన్లు దండుకున్నారు.

గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించారు. రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, నితిన్ గడ్కారీలకు సంజయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి గడ్కరీ అత్యధిక నిధులు మంజూరు చేశారని, తెలంగాణ రాష్ట్రానికి అత్యధికంగా సీఆర్ఐఎఫ్ నిధులు కేటాయించారని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## పేదవారి ఆకలి తీర్చాలి అనే లక్ష్యంతో

# సహస్ర ఫౌండేషన్ పనిచేస్తోంది

**సహస్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు పత్తేపు ప్రవీణ్**

**సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలతో దీపావళి సంబరాలు**

**తొలి సమయం వరంగల్ నవంబర్ 2:**
పేదవారి ఆకలి తీర్చాలి అన్న లక్ష్యమే సహస్ర ఫౌండేషన్ అని సహస్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు పత్తేపు ప్రవీణ్ అన్నారు. శుక్రవారం రాత్రి దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ లోని హనుమాన్ టెంపుల్ దగ్గర ఉన్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చి గుడిసెలో నివసిస్తున్న నిరుపేద పిల్లల కు మిఠాయిలు మరియు దీపాలతో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించిన సహస్ర ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ మాట్లాడుతూ.. ఎక్కడైతే ఆకలితో అలమటిస్తారో అలాంటి వారికి తాము ఉన్నాము అని సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం, నిత్యం ఏదో విధంగా ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నామన్నారు.గత రెండు సంవత్సరాల నుంచి పేదలకు నిరంతరం భోజనం కానీ మరియు ఇతర వస్తువులు గాని ఇచ్చి పేదల పక్షాన నిలుస్తున్న సహస్ర ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేస్తూ ఈ కార్యక్రమం ద్వారా ఎవరైనా ముందుకు వచ్చి సహాయం అందించాలనుకుంటే ఫౌండేషన్ కాంటాక్ట్ నెంబర్ 9701518127 కు సంప్రదించాలని అన్నారు.అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పత్తేపు ప్రవీణ్ మాట్లాడుతూ రోజూ అనేకమంది దాదాపు 200 నుంచి 300 మందికి నిత్యం అన్నం ప్యాకెట్లు ఇస్తూ ఇంకా మరెన్నో వివిధ రకాలుగా పేదవారికి సహాయం అందిస్తున్న సహస్ర



ఫౌండేషన్ అని అదేవిధంగా దీపావళి పర్వదినాన్ని నిరుపేద పిల్లలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.కార్యక్రమంలో పాలబయిన భరత్.దిండు చింటూ, మరియు సహస్ర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## డఫోడిల్స్ పాఠశాలలో కాలుష్య రహిత

# దీపావళి పై అవగాహనా సదస్సు

**వెలుగుల పండగ దీపావళిని ప్రకృతిహితంగా జరుపుకుందాం!**

**డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల అధినేత చింతల నరేందర్**

**పర్యావరణహిత బాణసంచాలే మేలు**




**తొలి సమయం నర్సంపేట :**
వెలుగుల పండగ దీపావళిని ప్రకృతిహితంగా జరుపుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల అధినేత చింతల నరేందర్ అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలోని అధినేత చింతల నరేందర్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి అంటి క్రాకర్స్ పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రతి ఒకరికి అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా పాఠశాల అధినేత చింతల నరేందర్ మాట్లాడుతూ..ప్రకృతి మనుషులను విడదీయరాని అనుబంధం మనం ఏం చేసినా పర్యావరణ హితంగా ఉండాలని కాలుష్యం మరింత పెంచేలా బాణసంచా కాలిస్తే మన మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదముంది. రణగొణ ధ్వనులతో కూడిన బాణాసంచా పేలుళ్లతో వృద్ధులు, దీర్ఘకాలిక రోగులకు తీవ్రఇబ్బందులుంటాయి. చిన్నారులు, గర్భిణుల కు భద్రత ఇవ్వాలన్నా పర్యావరణహిత బాణసంచాలే మేలు అని ప్రతి ఒక్కరు కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని అవగాహన కల్పించారు.అనంతరం అధ్యాపక బృందానికి, విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కుల జనగణనతో బీసీలకు అందనున్న

# అభివృద్ధి ఫలాలు

**కులగణన తర్వాత ముక్యంగా**

**బీసీ లకు రాజకీయ ప్రతినిధ్యం లభిస్తోంది**

**కాంగ్రెస్ కార్యకర్తలు కంకణ బద్ధులై కులసర్వేను ప్రతి ఇంటికి చేరవేయాలి**

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**




**తొలి సమయం డోర్నకల్ నవంబర్ 2:**
కుల జన గణనతో బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా గణనీయమైన అభివృద్ధి ఫలాలు అందుతాయని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.. మరిపెడ బంగ్లా భార్గవి ఫంక్షన్ హాల్ లో కుల జన గణన సమీక్ష సమావేశం మరిపెడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్లి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ హాజరై మాట్లాడారు.. సర్వేను కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్ధులై ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరుగుతాయి అన్నారు, రాజకీయంగా ప్రాతినిధ్యం లభిస్తుంది అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి చేరుతాయని అన్నారు అధికారులు పారదర్శకతతో సహకరించాలని కోరారు సమగ్ర ఇంటింటి సర్వే తో సేకరించిన వివరాలతో ప్రజల ఆర్థిక స్థితిగతులను అంచనా వేయొచ్చు అన్నారు తద్వారా వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించవచ్చును అన్నారు బీసీ కుల గణన తర్వాత జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు పెరిగి రాజకీయంగా ప్రాతినిధ్యం లభిస్తుంది అన్నారు.. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తెలంగాణలోని అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, పీసీసీ అధ్యక్షుల నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ నరేందర్ రెడ్డి మండల అధ్యక్షులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అన్ని మనువాద పార్టీలు మాలలకు

# అన్యాయం చేస్తున్నాయి

**అన్నదమ్ముల ఐక్యంగా ఉన్న మాల మాదిగలలో**

**మందకృష్ణ మాదిగ విద్వేషం రగిలిస్తుండు**

**డిసెంబర్ 1నాడు హైదరాబాద్ లో మాలలు**

**మానుకోట సత్తా చాటాలి**

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**




**తొలి సమయం డోర్నకల్ నవంబర్ 2:**
సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, బిఆర్ ఎస్, కాంగ్రెస్ బిజెపి లాంటి మనువాద రాజకీయ పార్టీలు మాలలకు అన్యాయం చేస్తున్నాయని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్.. పార్టీలపై నిప్పులు చెరిగారు.. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ.. ఈనెల 25 నుండి డిసెంబర్ 1 భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు జరిగే మాలల పాదయాత్ర కార్యక్రమం మానుకోటకు చేరింది.. 9వ రోజున జిల్లా కేంద్రంలోని కోర్టు సెంటర్ అంబెద్కర్ విగ్రహం వద్దకు చేరిన పాదయాత్రలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ.. అన్నదమ్ముల కలిసి ఉన్న మాల మాదిగల మధ్యన మందకృష్ణ మాదిగ విద్వేశం రగిలిస్తున్నాడని అన్నారు.. మాలల అస్తిత్వం రోజుకు బలహీనమై మాలలు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని అందరం ఏకమై జాతిని రక్షించుకుందాం అని పిలుపునిచ్చారు.. మాల జాతిని ప్రేమించడం వలన వైయస్సార్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యాడని అన్నారు ఈ కార్యక్రమంలో.. కాసర్ల భాస్కర్ జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి, గాదరి వెంకటస్వామి.. రాష్ట్ర కోఆర్డినేటర్, రాష్ట్ర నాయకులు గట్టు సత్యనారాయణ హనుమకొండ అధ్యక్షులు దావా రవి, ప్రధాన కార్యదర్శి నరసయ్య పాడుగుల ఉపాధ్యక్షులు మల్లం రవికుమార్, అధికార ప్రతినిధి శ్రీనివాస్ మాల మహానాడు శ్రేణులు , మహిళలు పాల్గొన్నారు.. మహిళల సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం అత్యంత ఆకర్షణీయంగా కొనసాగింది.

# గుంతలు లేని రోడ్లే మా ధ్యేయం

**గత పాలకుల వల్ల గర్భిణులు రోడ్ల మీదే ప్రసవాలు**

**మంచి రోడ్లు నాగరికతకు చిహ్నం**

**సంక్రాంతి వరకు గుంతల రోడ్లు కనిపించొద్దు : సీఎం నారా చంద్రబాబు**

**అమరావతి, నవంబర్ 2:** రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ ధ్యేయం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి పరవాడలో గుంతలు పడిన రోడ్లను పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గుంతలు లేని రోడ్లకు శనివారం అనకాపల్లి జిల్లాలోని వెన్నెలపాలెంలో శ్రీకారం చుట్టామని తెలిపారు. గుంతల రోడ్లు నరకానికి రహదారులు అని.. రోడ్ల మీద గర్భిణీలు డెలివరీ అయ్యారని.. ఈ పాపం గత పాలకులదే అంటూ మండిపడ్డారు. గుంతల రోడ్ల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయని ఎంతోమంది చనిపోయారని అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఐదేళ్లలో రహదారుల కోసం కేవలం రూ.1000 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. మంచి రోడ్లు నాగరికతకు చిహ్నమని.. అభివృద్ధికి ఆనవాళ్లు మంచి రహదారులు అని చెప్పుకొచ్చారు. వచ్చే సంక్రాంతికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండాలన్నారు. వర్షం వస్తే గతంలో రోడ్లు స్విమ్మింగ్ పూల్‌ను తలపించే విధంగా ఉన్నాయన్నారు. రౌడీ రాజకీయాలు వద్దని.. అభివృద్ధి రాజకీయాలు కావాలని వెల్లడించారు. "నేను ఎక్కడకు వెళ్ళినా పరదాలు లేవు, చెట్లు కొట్టడం లేదు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. మంచి రోడ్లు వస్తాయి" అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను, మద్యాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలన్నారు. డబ్బులు ఊరికనే రావు... సంపద సృష్టిస్తే డబ్బులు వస్తాయన్నారు. రూ.860 కోట్లు తో రాష్ట్రంలో మొత్తం గుంతలు పూడుస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్ విధ్వంసం సృష్టించారన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను...గాడిలో పెడతానని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని రోడ్లు వేస్తామని ఇందుకోసం ఒక పక్కా ప్రణాళిక వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**సురక్షిత ప్రయాణం కోసమే: మంత్రి నాదెండ్ల**

మరోవైపు విశాఖపట్నం పూర్ణ మార్కెట్ రామకృష్ణ థియేటర్ వద్ద గుంతల పూడ్చివేత కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గుంతలేని రహదారి కోసం



ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. గతంలో రోడ్ల కోసం జనసేన సోషల్ మీడియా క్యాంపెయిన్ చేసిందని గుర్తుచేశారు. వైసీపీ కారణంగా ఈరోజు రోడ్లు గుంతలు పూడ్చుకునే స్థాయికి దిగజారాల్సి వచ్చిందన్నారు. ప్రజల సురక్షితవంతమైన ప్రయాణం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.

**గుంతల రహిత రాష్ట్రంగా ఏపీ: మంత్రి రామానాయుడు**

వచ్చే సంక్రాంతి నాటికి రూ.600 కోట్లతో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సాక్షి ప్రకటనలకు ఖర్చుపెట్టిన రూ.300 కోట్లు కూడా కనీసం రోడ్లకు జగన్ ఖర్చు పెట్టలేదని విమర్శించారు. గత ఐదు సంవత్సరాల పాలనలో అధ్వాన రోడ్లతో ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవడం, వాహన మరమ్మతులకు జేబులు గుల్లవడం చూశామన్నారు. జగన్ పాలనలో మ్యాప్‌ను చూసి కాకుండా గుంతల రోడ్లను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించే స్థాయికి జగన్ దిగజార్చారంటూ మంత్రి రామానాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోలవరం ఎత్తు తగ్గించే కుట్రలు

**- కేంద్రం నిధులు డైవర్ చేశారన్న అంబటి**

**- మాజీమంత్రి వ్యాఖ్యలపై భగ్గుమన్న నిమ్మల - ఆధారాలు ఉంటే చూపాలని డిమాండ్**

**అమరావతి,నవంబర్2:** కూటమి ప్రభుత్వం కుట్రతో ఏపీకి జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు బలి కాబోతుందని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరానికి విఘాతం కలుగుతుందని, ఆ ప్రాజెక్టుకు ఉరి ఖాయమని అన్నారు. గతంలో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్‌ను సరైన విధానంగా నిర్మించక పోలవరం పనులు పూర్తికాలేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరాన్ని గాడిలో పెట్టామని పేర్కొన్నారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి రావడంతో పోలవరాన్ని పాతర వేయనున్నాడని ఆరోపించారు. పక్క రాష్ట్రాలఒత్తిడితో పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా కన్నా ప్రత్యేక ప్యాకేజీ ముఖ్యమని కేంద్రంతో ఒప్పందం చేసుకున్న చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును గంగలో కలుపనున్నారని విమర్శించారు.

పోలవరానికి రూ. 12,157 కోట్లు కేంద్ర నిధుల విడుదలకు గత వైసీపీ ప్రభుత్వమే కారణమని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం విడుదల చేసిన అడ్వాన్స్ నిధులను డైవర్ట్ చేశారని ఆరోపించారు. వైసీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ట్విట్టర్‌లో కౌంటర్ ఇచ్చారు. అబద్దాలు ఆడడంలో అంబటిది అందె వేసిన చెయ్యి అంటూ విమర్శలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. నిద్రపోయే వాణ్ణి లేపవచ్చు.. నిద్ర నటించే వాణ్ణి ఎవరు లేపగలరు? అంటూ సెటైర్లు వేశారు. అలాగే అంబటికి అన్నీ తెలుసని, అయినా వాళ్ల పార్టీ అధినేత మెప్పుకోసం ఆయన చెప్పిన అబద్దాలనే ఈయన పదేపదే చెబుతున్నారన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తున్నట్లు అసలు మీకు ఎవరు చెప్పారు? ఎప్పుడు చెప్పారు? మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపించండని అంబటిని మంత్రి నిమ్మల నిలదీశారు. మాకు తెలియకుండా మీ వైయస్సార్ పార్టీకి, నేతలకు మాత్రమే పంపారా! పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లకు పెంచి పూర్తి చేస్తామని నేను చెబితే సరిపోదా.. ప్రధాని మోదీ, కేంద్ర జల శక్తి మంత్రితో చెప్పించాలని అనడానికి మీకు అసలు సిగ్గుందా! అంటూ నిమ్మల ÷ర్ అయ్యారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ రెండు కూడా ఎన్డీఏ ప్రభుత్వాలేనని.. తమది డబల్ ఇంజిన్ సర్కార్ అని.. ఆ విషయం గుర్తెరిగి మాట్లాడండి అని మంత్రి నిమ్మల వైసీపీ నేత అంబటికి వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలది ఒకటే మాట, ఒకటే బాట అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పోలవరం, అమరావతి రెండూ, రెండు కళ్ళు అని ప్రగతి, సంక్షేమం ఆయనకు సమప్రాధాన్యం అని చెప్పుకొచ్చారు. అందువల్ల పోలవరాన్ని సాంకేతిక సలహా మేరకు ముందుకు తీసుకువెళతామన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మాకు 100కు 150 శాతం చిత్తశుద్ధి ఉందన్నారు. పోలవరం అవశ్యకత మీకంటే మాకు బాగా తెలుసని.. ప్రాజెక్టు ఎత్తుని 41.15 మీటర్లకు కుదించేలా చంద్రబాబు కేంద్రంతో రహస్య ఒప్పందం చేసుకుని ఆ విషయం గోప్యంగా ఉంచినట్టు అంబటి ఆరోపించడం చూస్తే ఆయన మానసిక పరిస్థితి మీద డౌట్ వస్తుందని చురకలు వేశారు. అక్టోబర్ 9న ఇచ్చిన రూ. 2348 కోట్లు మళ్ళించామనడం ఇదొక తప్పుడు ఆరోపణన్నారు. నిరూపించే దమ్ముందా మీకు? అంటూ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత సాంకేతిక ప్రమాణాల మేరకు నిర్మించి తీరుతామన్నారు. ఆంధ్రుల అభిమానాన్ని శాశ్వతంగా చూరగొంటామని.. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామని కామెంట్స్ చేశారు. మీరు అబద్దాలు మానేయండి. డైవర్షన్ పాలిటిక్స్ మానుకోండి. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మసక బారిన మీ పార్టీ బతికి బట్ట కట్టడం కష్టం అంటూ ఎద్దేవా చేశారు.

# పెరుగుతున్న వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి

**- రాయలసీమ జిల్లాలు విద్యుత్తు ప్రాజెక్టులకు అనుకూలం - జగన్ సర్కార్ నిర్వాకంపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి**

**ఏలూరు,నవంబర్2:** అనుయాయులకు మేలు చేయడం కోసం జగన్ ఎక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. జగన్ చేసిన తప్పుల కారణంగా నేడు ప్రజలపై భారం పడుతుందన్నారు. ప్రతి ఏడాది విద్యుత్తు వినియోగం పెరుగుతోందని, దానికి అనుగుణంగా ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ జిల్లాలు విద్యుత్తు ప్రాజెక్టులకు అనుకూలమని మంత్రి తెలిపారు. బయట నుంచి విద్యుత్తు కొనుగోలు చేయకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు మాత్రమే అయిందని, తక్కువ వ్యవధిలో అద్భుతాలు చేయలేమన్నారు. రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు వైసీపీ నాశనం చేసిందని, జగన్ పాలనలో అభివృద్ధి కుంటిపడిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా స్మార్ట్ మీటర్లు పెట్టలేదని, కేవలం వైసీపీ తమ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికైనా వైసీపీ అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు. ఆంధప్రదేశ్‌లో త్వరలోనే పట్టభద్రుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న గొట్టిపాటి రవికుమార్ జిల్లాలో పార్టీ నేతలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు నీటి సంఘాల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఎన్నికల సన్నద్ధతపై సమావేశంలో చర్చించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు దిశగా ముందుకెళ్తోందన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్లాలనేదానిపై చర్చించామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వ నాశనమైందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలు ఉన్నాయని, అలాగే జిల్లాలో రోడ్ల సమస్య ఉందని ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రానున్న రోజుల్లో రాజకీయంగా, అభివృద్ధి పరంగా ముందుకు వెళ్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రహదారుల మరమ్మతులు క్రమం తప్పకుండా చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయ్యాయన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

## నవంబర్ 4 నుండి టాస్క్ సెంటర్‌లో మొదటి బ్యాచ్

**తొలి సమయం పెద్దపల్లి**



జిల్లా లో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 నుండి ప్రారంభమ వుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్ లో క్లాసులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు మరియు అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ టాస్క్ పెద్దపల్లి రీజినల్ సెంటర్ లో నవంబర్ 4 నుండి మొదటి బ్యాచ్ డిగ్రీ, బిటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకొని, తరగతులకు హాజరు కావాలని టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు. టాస్క్ ద్వారా కనీసం 10 రోజులు సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, ఐటీ స్కిల్స్ పై శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించండితెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్-టాస్క్ పెద్దపల్లి (పాతఏంపిడిఓ భవనం)7075522671

## వృద్ధురాలిని ఆశ్రమంలో చేర్పించిన ఎస్ఐ శేఖర్

**మానవత్వం చూపెట్టిన రామడుగు ఎస్ఐ శేఖర్**




**తొలి సమయం రామడుగు**

అచేతన స్థితిలో ఉన్న వృద్ధురాలిని తనను ఎవరు సాకుతలేరని ఓ వృద్ధురాలు పోలీస్ స్టేషన్ కు రావడంతో మానవత్వం ప్రదర్శించి ఓ స్వచ్ఛంద సంస్థలో చేర్పించారు ఎస్ఐ శేఖర్.. వివరాలలోకి వెళితే రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన కుమ్మరి దుర్గమ్మ 65 అనే వృద్ధురాలకు ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు..కాగా కుమారుడు నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. దీంతో కూతుర్లు తల్లిని పట్టించుకోవడం లేదు. తనను ఎవరూ పట్టించుకోవడంలేదని శనివారం రామడుగు పోలీస్ స్టేషన్కు వచ్చి వృద్ధురాలు ఎస్ఐ శేఖర్ ను ఆశ్రయించారు. దీంతో ఎస్ఐ శేఖర్ వృద్ధురాలిని కరీంనగర్ లోని స్పందన యువసేన స్వచ్ఛంద సేవా సంస్థలో చేర్పించి మానవత్వాన్ని చాటుకున్నారు..

## ఎక్స్ ఉద్యోగులకు ఎలాన్ మస్క్ షాక్

**న్యూఢిల్లీ, నవంబర్ 2:** ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. కరోనా మహమ్మారి వ్యాప్తి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం సంకేతాల నేపథ్యంలో దాదాపు అన్ని సంస్థలు తమ ఉద్యోగుల్ని ఎడాపెడా పీకేసిన విషయం తెలిసిందే. చిన్నా, పెద్ద కంపెనీలన్న తేడా లేకుండా అన్ని సంస్థలూ ఉగ్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆధీనంలోని మైక్రోబ్లాగింగ్ సైట్ ఎక్స్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. నవంబర్ 5న జరగున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రమోట్ చేయడంలో బిజీగాఉన్న మస్క్.. తన ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలిసింది. తాజా రౌండ్‌లో ఎక్స్‌లోని ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులను తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నది ఇంకా స్పష్టత రాలేదని సదరు నివేదిక తెలిపింది. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఉద్యోగులకు ఓ పేజీ నివేదిక ఇవ్వాలని ఎక్స్ కోరింది. దాని ఆధారంగా ఉద్వాసన పలికినట్లు సదరు నివేదిక పేర్కొంది. ఉద్యోగులకు మెయిల్స్ ద్వారా లేఆఫ్స్ సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే, ఈ తాజా లేఆఫ్స్‌పై ఎక్స్ బహిరంగంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు.

## ఇంపోర్టెడ్ మాల్ వ్యాఖ్యలను సమర్థించిన సంజయ్‌రౌత్

**ముంబై, నవంబర్ 2:** ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన పార్టీ ఎంపీ అరవింద్ సావంత్.. షిండే వర్గానికి చెందిన శివసేన నేత షైనా ఎన్‌సీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె ఇంపోర్టెడ్ మాల్ అంటూ ఆయన విమర్శించారు. ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలను శివసేన నేత సంజయ్ రౌత్ సమర్థించారు. తమ పార్టీ ఎంపీని ఆయన డిఫెండ్ చేసుకున్నారు. తమ నేత ఎవరినీ అవమానించలేదని, అరవింద్ సావంత్ తమ సీనియర్ ఎంపీ అని, ముంబాదేవి స్థానానికి చెందిన బీజేపీ నేత షైనా ఎన్సీ బయటి వ్యక్తి అని, ఆమె ముమ్మాటికీ ఇంపోర్టెడ్ మాల్ అని రౌత్ అన్నారు. ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యల్లో.. మహిళలను అవమానించినట్లు లేదని ఆయన అన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ గురించి మీరెటువంటి వ్యాఖ్యలు చేశారో గుర్తు లేదా అని రౌత్ విమర్శించారు. బయిటి వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేస్తే, వాళ్లు బయటి నుంచి వచ్చారనే చెబుతామన్నారు. దీంట్లో పెద్ద రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎంపీ అరవింద్ సావంత్ చేసిన వ్యాఖ్యలను షైనా ఎన్సీ ఖండించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101